## శంకర్పల్లి మున్సిపాలిటీకి ఉత్తమ పర్యావరణ అవార్డు




**శంకర్పల్లి వాసవి తెలంగాణ న్యూస్** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మున్సిపాలిటీకి తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుండి ఉత్తమ పర్యావరణ పనితీరు అవార్డు రావడం జరిగింది అని కమిషనర్ యోగేష్ తెలిపారు. రాష్ట్రంలో ఐదు మున్సిపాలిటీలతోపాటు శంకర్పల్లి మున్సి పాలిటీకి ఈ అవార్డు రావడం చాలా సంతోషం గా ఉంది అని అన్నారు. ఈ అవార్డు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆడిటోరియం సనత్ నగర్ లో జరిగే కార్యక్ర మంలో ఈ అవార్డు అందిస్తారు అని అన్నారు.

## ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు



ఎన్.శంకర్ మండల విద్యాధికారి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు గత 5రోజులుగా సెయింట్ ఆంథోని పాఠశాలలో శిక్షణా నిర్వహించడం జరిగిందని, శిక్షణా ముగింపు కార్యక్రమంలో టీచర్స్ మాట్లాడుతూఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉందనిఎంతో ఆనందం వ్యక్తం చేస్తూఎన్నో నూతన అంశాలు నేర్చుకున్నామని నేర్చుకున్న ప్రతి అంశాన్ని పాఠశాలకు వెళ్లి పాఠశాలలో గుణాత్మక నిర్మాణాత్మక విద్యను విద్యార్థులకు అందించేందుకు నిరంతరం చేస్తామని తెలిపారని మండల విద్యాధికారి ఎస్.శంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీలు యూసుఫ్ మల్లేశంఅబ్దుల్ కలాం సురేష్ ప్రవీణ్ కుమార్ మహేష్ టీచర్స్ మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి తెలిపారు.

## కూకట్ పల్లీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో



టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ


**కూకట్ పల్లీ మే 24 (వాస్తవ తెలంగాణ)** తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మే 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్ పల్లీ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లీ ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించరు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహిరు నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్ పల్లీ ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత,జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## శేరి సతీష్ రెడ్డి కి ప్రెస్ క్లబ్ ఏర్పాటు కొరకు వినతి పత్రం అందజేత



**కూకట్ పల్లీ మే 24 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ కోసం వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్ పల్లీ ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య .ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని, జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్యూటీ సీక్రెట్



పాదాల పగుళ్లను తగ్గించడంలో పసుపు నూనె అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరినూనె లేదా ఆముదం నూనెలో రెండు చుక్కల పసుపు నూనె కలిపి.. ఆ మిశ్రమంతో పాదాలను మృదువుగా మసాజ్ చేసుకోవాలి.పాదాల పగుళ్లను తగ్గించడంలో పసుపు నూనె అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరినూనె లేదా ఆముదం నూనెలో రెండు చుక్కల పసుపు నూనె కలిపి.. ఆ మిశ్రమంతో పాదాలను మృదువుగా మసాజ్ చేసుకోవాలి. ఈ టిప్‌ను రెగ్యులర్‌గా ఫాలో అయితే.. . జుట్టుకూ అనేక ప్రయోజనాలు అందుతాయి. పసుపు నూనెలో చుండ్రును నివారించడంతోపాటు జుట్టు రాలడాన్ని తగ్గించే గుణాలు అధికం. ఇందులోని యాంటి ఫంగల్ లక్షణాలు.. జుట్టు కుదుళ్లలో ఇన్‌ఫెక్షన్లు రాకుండా కాపాడతాయి.

# మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు

**వివిధ రంగాల నిపుణులతో శ్రీవారి సేవ**

**డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో జె.శ్యామలరావుం**



**తిరుమల,24మే(వాస్తవ ఆంధ్ర)** టీటీడీలో మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు అమలు చేయనున్నట్లు టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు వెల్లడించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో శనివారం ఉదయం డయల్ యువర్ ఈవో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా టీటీడీ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి టీటీడీ ఈవో వెల్లడించారు.డయల్ యువర్ ఈవోలోని ముఖ్యాంశాలువేసవి నేపథ్యంలో విస్తృత ఏర్పాట్లు: వేసవి నేపథ్యంలో తిరుమల, టీటీడీ స్థానికాలయాల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేపట్టాం.భక్తులు ఎండ తీవ్రతకు ఇబ్బంది పడకుండా ఆలయ మాడ వీధుల్లో చలువ పందిళ్లు, కూల్ పెయింట్, నిరంతరాయంగా నీటిని పిచికారి చేస్తున్నాం. రద్దీ ప్రాంతాల్లో, క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగ విరివిగా పంపిణీ చేస్తున్నాం.తిరుపతిలో శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ లలో దర్శన టోకెన్ల కోసం వేచి ఉండే భక్తులకు మంచినీరు, మజ్జిగ, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. మరింత పటిష్టంగా శ్రీవారి సేవ: రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు టీటీడీలో మరింత పటిష్టంగా శ్రీవారి సేవను అమలు చేసేందుకు చర్యలు చేపట్టాం.వివిధ రంగాల నిపుణుల సేవలు:వివిధ రంగాల నిపుణుల సేవలును వినియోగించుకునేందుకు వీలుగా కార్యచరణ సిద్ధం చేస్తున్నాం.శ్రీవారి ఎన్ఆర్ఐ సేవలు:ఎన్ఆర్ఐ సేవలు శ్రీవారి సేవ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాం.గోమాత సేవ:వీటితో పాటు గోమాతలకు సేవ చేసేందుకు 'గోసేవ'ను అందుబాటులోకి తీసుకురానున్నాం.గ్రూప్ లీడర్ల వ్యవస్థ:గ్రూప్ లీడర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి వారికి దశలవారీగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తిరునామధారణ పునరుద్ధరణ:తిరుమలలో తిరునామధారణ కార్యక్రమాన్ని పునరుద్ధరించాం. శ్రీవారి సేవకులతో తిరుమలలోని 18 ప్రాంతాల్లో ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతోంది.టీటీడీలో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి: తిరుమలను ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయడానికి టీటీడీ పట్టణ ప్రణాళిక శాఖను ఏర్పాటు చేశాం.ఇటీవలే పలు పోస్టుల భర్తీకి రాష్ట్ర క్యాబినెట్ కూడా ఆమోదం తెలిపింది. దీనితో పాటు దేశవ్యాప్తంగా ఉన్న ఆర్కిటెక్చర్ కన్సెల్టెన్సీల ద్వారా టీటీడీలో అన్ని ఆలయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం.మొదటి దశలో...తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, అమరావతి వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, కపిలతీర్థం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగాలాపురం వేదనారాయణస్వామి ఆలయం, ఒంటిమిట్ట కోదండరామ స్వామి ఆలయం, తిరుమలలోని ఆకాశగంగ, పాపవినాశనం అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ తయారు చేసేందుకు చర్యలు చేపట్టాం.

వసతి గృహాల పేర్లు మార్పు: తిరుమలలోని 45 విశ్రాంత భవనాల పేర్లు మార్పునకు 75 ఆధ్యాత్మిక పేర్లను టీటీడీ ఎంపిక చేసింది.ఇందులో 42 మంది టీటీడీ సూచించిన పేర్లను మార్పు చేశారు. ఇదివరకే 33 కాటేజీలకు వివిధ దేవతల పేర్లు కలిగిఉన్నాయి. మిగిలిన రెండు విశ్రాంతి గృహాలు స్పందించలేదు.దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టీటీడీనే మార్పు చేసేందుకు, ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్ నివాస్ పేరు విషయంలో వారితో చర్చించేందుకు బోర్డు నిర్ణయించింది.టీటీడీలో ప్రక్షాళన: ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు టీటీడీలో ప్రక్షాళన చేపట్టాం. భక్తులకు దర్శనం, వసతి, అన్నప్రసాదాలు, లడ్డూ ప్రసాదంలో సమూల మార్పులు తీసుకొచ్చాం. తిరుమల అటవీ ప్రాంతంలో 68 శాతం నుండి 80 శాతానికి పచ్చదనాన్ని పెంపొందించేందకు చర్యలు చేపట్టాం.వివిధ రాష్ట్రాల రాజధానుల్లో టీటీడీ ఆలయాల నిర్మాణం: శ్రీవారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో టీటీడీ ఆలయాలు నిర్మించేందుకు 26.09.2014లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు.అందులో భాగంగా ఇప్పటికే 8 రాష్ట్రాల్లో ఆలయాల నిర్మాణం జరిగింది.ఇటీవల బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు టీటీడీ మిగిలిన నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలు, 15 రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాయడం జరిగింది.వారి ఆమోదం మేరకు ఆయా రాష్ట్రాల రాజధానుల్లో ఆలయాల నిర్మాణం చేపడతాం.అన్యమతస్తులపై చర్యలు: టీటీడీ తీసుకున్న విధానపరమైన నిర్ణయం ప్రకారం అన్యమతస్తులపై చర్యలు చేపట్టాం.ఇప్పటికే టీటీడీలో ఉన్న 29 మంది అన్యమత ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ ఇచ్చేందుకు టీటీడీ బోర్డు కూడా ఆమోదం తెలిపింది.వైఖానస ఆగమ సలహా కమిటీ నియామకం: ప్రస్తుత వైఖానస ఆగమ సలహా కమిటీని రద్దుచేసి, ఐదుగురు సభ్యులతో కొత్త కమిటీని టీటీడీ నియమించింది మరింత నాణ్యంగా ఆహార పదార్థాలు: భక్తులకు మరింత నాణ్యంగా, రుచికరంగా ఆహార పదార్థాలు అందించేందుకు తిరుమలలోని బిగ్ క్యాంటీన్లు, జనతా క్యాంటీన్లను పేరొందిన సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించాంఆదాయంతో సంబంధం లేకుండా నిర్వాహకుల సామర్థ్యాన్ని బట్టి, పేరొందిన సంస్థలకు కేటాయించడానికి త్వరలోనే టెండర్లను పిలుస్తాం.మరింత పారదర్శకంగా సాంకేతిక సేవలు: సాంకేతిక పరిజ్ఞానంతో భక్తులకు మరింత పారదర్శకంగా, సులభతరంగా, త్వరితగతిన సేవలు అందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజన్స్, %ఖీమీ మీాచీ×యూ=×చీ+, ఔనాయూాశ్రా +ూంజు=చీూచీజజు% , గూగుల్ తో ఒప్పందం, ఆధార్ నమోదు, కియోస్క్ సేవలు అందుబాటులోకి తీసుకొస్తున్నాం.అభిప్రాయ సేకరణ: భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలను సేకరించి మరింత మెరుగైన సేవలు అందించేందుకు వాట్సాప్ ఫీడ్ బ్యాక్ సిస్టమ్ అందుబాటులోకి తీసుకొచ్చాం.ఈ విధానం ద్వారా పారదర్శకంగా, నాణ్యమైన సేవలు అందించేందుకు అవకాశం ఏర్పడింది. తిరుమలలో వసతి గృహాల ఆధునీకరణ: తిరుమలలో వసతి గృహాల ఆధునీకరణ, కాలం చెల్లిన వసతి గృహాల పునఃనిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. ఆహార నాణ్యత పెంచేందుకు క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్: టీటీడీ భక్తులకు మరింత నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ అందుబాటులోకి తీసుకొస్తున్నాం.తిరుమలలో 12వేల చదరపు అడుగుల స్థలంలో ఈ ల్యాబ్ ఏర్పాటు చేస్తున్నాం.టీటీడీలో అన్నప్రసాదాల తయారీకి ఉపయోగించే పప్పు దినుసుల నాణ్యత పెంచేందుకు నిపుణుల సహకారం తీసుకుంటున్నాం.ఇందుకోసం రిలయన్స్ రీటైల్ సంస్థ ఉచితంగా సేవలు అందించేందుకు ముందుకు రావడంతో ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నాం.గోశాలపై ప్రత్యేక దృష్టి: టీటీడీ గోశాలలో గోసంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాం. గోవులు, లేగ దూడలకు రోజువారీ అందిస్తున్న నాణ్యమైన దాణా, పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపట్టాం.ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీఈ శ్రీ టీ.వీ.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు దళితులను మోసం చేస్తున్నడు : మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**మంచిర్యాల :** ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు విషయంలో పోచంపాడు గ్రామ శివారులోని వేంపల్లి, ముల్కల్లా గ్రామాలకు చెందిన దళిత, బీసీ సోదరుల భూములను తక్కువ ధరకు ( ఎకరానికి రూ.13.50 లక్షలు) కొనుగోలు చేస్తున్నారని.. అధికారులు, అధికార పార్టీ నాయకులు బెదిరించి వారి భూములను లాక్కుంటున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇంకా ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'ఈ సందర్భంగా నేను సూటిగా చెప్పదలుచుకున్నా. వాళ్లకు ఇవ్వవలసినంత నష్టపరిహారం న్యాయంగా చెల్లించి, ఆ స్థలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ భయపెట్టి, బెదిరించి వాళ్ల దగ్గర నుంచి అన్యాయంగా భూములు గనుక తీసుకుంటే, రేపు మా ప్రభుత్వం వచ్చిన తర్వాత మేం దళిత, బీసీ సోదరులకు అండగా ఉంటాం. ఇప్పుడు అక్కడ ఎవరు భూములు కొనుగోలు చేసినా, ఆ భూములను మళ్ళీ దళిత, బీసీ సోదరులు తమ ఆధీనంలోకి తీసుకుంటారు. ఇప్పుడు మీరు తక్కువ ధరకు కొనుగోలు చేసిన భూమిని దళిత, బీసీ సోదరులకు అప్పగించవలసి వస్తుంది' అని హెచ్చరించారు.'మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ రోజు ఆ భూమికి ఎంత రేటు ఉంటుందో అంత రేటు అక్కడ కొన్న వ్యాపారస్తులే అక్కడున్న దళిత, బీసీ సోదరులకు చెల్లించవలసి వస్తుందని అన్నారు. అప్పుడు నా మద్దతు కూడా పూర్తిగా వాళ్ళకే ఉంటుందని చెప్పారు. అప్పటి మార్కెట్ ధర చెల్లించకపోతే రైతులు వాళ్ళ భూమిని వాళ్లు ఆక్రమించుకుంటారని అన్నారు. వారికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో పోలీసులు, వివిధ శాఖల అధికారులు పూర్తిగా అండగా ఉంటారని అన్నారు. అన్యాయానికి కొమ్ముగాసి, పేదవాళ్లను రోడ్డున పడేసి, మీరు వ్యాపారం చేసి డబ్బులు సంపాదించుకుంటామంటే కరెక్టు కాదు' అని మాజీ ఎమ్మెల్యే సూచించారు.'ఇప్పుడు ముల్కల్లా, వేంపల్లి గ్రామాలకు సంబంధించిన భూమి కోల్పోతున్న రైతులు తమకు జరుగుతున్న అన్యాయాన్ని మాకు బాండు పేపర్ మీద రాసి ఇస్తున్నారు. 'కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారుల అండతో మమ్ములను బెదిరించి భూములు తీసుకున్నారు. మాకు న్యాయం చేయగలరు. మాకు ఇష్టం లేకున్నా భయంతోనే మా భూములు ఇచ్చి డబ్బులు తీసుకున్నాం. మేం భయభ్రాంతులకు గురై ఒప్పుకున్నాం' అని రాసిచ్చారని ఆయన చెప్పారు. 'కాబట్టి అక్కడ భూమి కొందాం అనుకుంటున్న ప్రతి వ్యక్తి ఒకటికి, పది సార్లు ఆలోచించుకోవాలి. భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ భూమి యజమానులైన దళిత, బీసీ సోదరులకు న్యాయం జరిగేంత వరకు సహకారం అందిస్తాం' అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, పట్టణ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఆకలి క్యాన్వాస్‌పై మెరిసిన రంగుల కిరణం



పిల్లలకు బొమ్మలు చూడాలని ఆశ. తనకేమో బొమ్మలు గీయాలన్న ఆశయం. రంగుల కళతో ప్రపంచాన్ని తనవైపు తిప్పుకోవాలని కలలు కన్నాడు కానీ, అన్నం పెట్టి చదివించలేని ఇల్లు అతని ఆశలకు ఆదిలోనే గండి కొట్టింది. అయినా పట్టు విడవలేదు. ఊరు దాటి గురుకుల పాఠశాలకు చేరాడు. అక్కడ తన కళకు కొత్త రూపాన్ని సాధించాడు. దానికి నగిషీలు చెక్కాలని చేతిలో చిల్లిగవ్వ లేకుండా హైదరాబాద్‌లో ఊడిపడ్డాడు. బ్యానర్లు రాస్తూ కెరీర్ మొదలుపెట్టాడు. పట్టుదల, ప్రేరణ, ప్రయత్నం ఇవన్నీ అతణ్ని రంగుల ప్రపంచంలో ప్రకాశింపజేశాయి. చేయి తిరిగిన చిత్రకారుడిగా నిలబెట్టాయి. అంతర్జాతీయ కళాకారుడిగా పేరు తెచ్చుకుంటున్న ఆ పేదింటి బిడ్డ పేరు వరికిల్ల కిరణ్. ఆకలి క్యాన్వాస్‌పై మెరిసిన ఈ రంగుల కిరణం 'బతుకమ్మ'తో పంచుకున్న ముచ్చట్లు ఇవి..పెద్దపల్లి జిల్లాలో చిన్న బొంకూరు అనే మారుమూల పల్లెటూరు మాది. మా అమ్మానాన్నలు వ్యవసాయ కూలీలు. ఆ రోజుల్లో మా ఊరికి బస్సు లేదు. మా వాళ్లకు నన్ను చదివించే స్తోమత లేక పెద్దమ్మ వాళ్ల ఇంట్లో ఉండి చదువుకోవాల్సి వచ్చింది. అట్లా నర్సాపూర్ (ఎలిగేడు మండలం) ప్రభుత్వ పాఠశాలలో చదివాను. నాలుగో తరగతి చదువుతున్నప్పుడు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చేరేందుకు పరీక్ష రాశాను. మేడిపల్లిలోని గురుకుల పాఠశాలలో సీటొచ్చింది.పనికి చదువు పథకంపదో తరగతి తర్వాత కాలేజీలో చదవడానికి డబ్బుల్లేవు. కాలేజ్ ఫీజు, పుస్తకాల ఖర్చులకు రూపాయి ఇచ్చేవాళ్లు లేరు. ఇంట్లో రెక్కాడితె డొక్కాడని పరిస్థితి. గోదావరిఖనిలో సాయి గీతాంజలి జూనియర్ కాలేజ్ ఉంది. 'కాలేజ్ ఫీజ్ లేకుండా నాకు చదువు చెప్పాలి. నేను వాళ్లకు బ్యానర్లు, బోర్డులు, వాల్ రైటింగ్ ఉచితంగా రాయాలి' అన్న ఒప్పందంతో ఇంటర్ చదివాను. సెలవు రోజుల్లో కార్పొరేట్ కంపెనీల ఉత్పత్తుల గురించి గోడలపై రాసే ఒక ఆర్టిస్ట్ దగ్గర రోజు కూలీగా పని చేసేవాడిని. రకరకాల ఉత్పత్తుల బొమ్మలు వేసి, వాటి గురించి రాసేవాడిని. ఆ రోజుల్లో రోజుకు డబ్బు రూపాయలు కూలీ ఇచ్చేవాడు. అది చాలా పెద్ద మొత్తం. అలా నా పుస్తకాలు, దుస్తులు, ఇతర ఖర్చులకు పైసలు సంపాదించుకునేవాడిని. చదువు మీద పెద్దగా శ్రద్ధ లేదు. ఇంటర్ డిస్‌కంటిన్యూ చేశాను.హైదరాబాద్‌లోని శ్రీవేంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజ్‌లో అయిదేళ్ల బీఎఫ్ఏ కోర్సుకి పదో తరగతి పాస్ అయితే చాలు. ఆ కోర్సులో చేరాలని పరీక్ష రాశాను. సెలెక్ట్ అయ్యాను. బీఎఫ్ఏలో చేరాలంటే పదిహేను వందల రూపాయలు ఫీజు కట్టాలి. నా దగ్గర అంత లేవు. ఇంటర్ చదివిన కాలేజ్ వాళ్లు నాకు సాయం చేశారు. బీఎఫ్ఏలో చేరడానికి ఫీజు ఉంది. కానీ, హైదరాబాద్ వెళ్లడానికి డబ్బుల్లేవు. పెద్దపల్లిలో రైల్వే కానిస్టేబుల్ ఉన్నాడు. ఆయన ఆర్ట్‌ని బాగా ఇష్టపడేవాడు. నేను బోర్డులు రాస్తుంటే చాలాసేపు నిలబడి చూసేవాడు. అలా తనతో పరిచయం ఏర్పడింది. ఓరోజు ఆ అన్న దగ్గరికి వెళ్లాను. ఆయన పక్కనుంటే టికెట్ లేకున్నా ఎవరూ పట్టుకోరని తన వెంట సికింద్రాబాద్ దాకా వస్తానని అడిగాను. కాదనకుండా ఆ అన్న నాకోసం వచ్చాడు.అందులో అయిదో తరగతిలో చేరాను. అక్కడ తాంద్ర అశోక్ అనే ఆర్ట్ టీచర్ నాలో ప్రతిభను గుర్తించారు. బొమ్మలు గీయడం, రంగులు దిద్దడంలో మెలకువలు నేర్పించారు. ఆ సార్‌కు బదిలీ అయ్యాక ఆయన స్థానంలో వచ్చిన వెంకటేశ్వర్లు సార్ కూడా నన్ను ప్రోత్సాహించారు. ఫైన్ ఆర్ట్స్‌లో డిగ్రీ చదవమని చెప్పారు. ఎలా చదవాలి? ఎక్కడ చేరాలో ఆయన చెబుతూ ఉండేవారు. అలా బొమ్మలే నా జీవితం అనే అభిప్రాయానికి వచ్చాను. చదువు మీద పెద్దగా శ్రద్ధ చూపలేదు. ఆర్టిస్ట్ కావాలన్న కోరికతో పెరిగాను. చదువుకునే సమయమంతా బొమ్మలు గీయడానికే కేటాయించాను. మెదక్‌లోని బాల వికాస సమితి నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో నాకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి వచ్చింది. అలా ఎన్నో బహుమతులు గెలుచుకోవడంతో నాకు అవి కొత్త ప్రేరణనిచ్చాయి

